క్లుప్తంగా

నేడు వైఎస్సార్ ఆసరా పంపిణీ

చంద్రగిరి: డ్వాక్రా అక్కచెల్లమ్మకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా 4వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని బుధవారం చంద్రగిరిలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఎంపీడీఓ బాలాజీ నాయక్‌లో మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం చంద్రగిరి మార్కెట్‌యార్డు ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరవుతారని చెప్పారు. అనంతరం తుడా చైర్మన్ చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా నిధులను అందించడం జరుగుతుందన్నారు.

కౌటిల్య శ్రీధర్‌కు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు



లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న కౌటిల్య విద్యాసంస్థ డైరెక్టర్ శ్రీధర్

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి ఎమ్మార్‌పల్లి సర్కిల్‌లోని కౌటిల్య పోటీ పరీక్షల విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీధర్‌కు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును ఇటీవల హైదరాబాదులో అందుకున్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో రాయలసీమలో విద్యార్థుల విజయానికి గత 17 ఏళ్లుగా చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఆమ్‌బిషన్స్ అనే జాతీయ స్థాయి కెరీర్ కౌన్సెలింగ్ కన్సల్టన్సీ సంస్థ ఈ అవార్డును అందజేసింది. తెలంగాణ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీధర్ అవార్డు అందుకున్నారు.

పాకాల ఉపసర్పంచ్‌కు పరామర్శ



ప్రకాష్‌రెడ్డిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల : పాకాల ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డిని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రకాష్‌రెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కుడిచేయి దెబ్బతింది. ఈ విషయం తెలిసి తుడా చైర్మన్ మంగళవారం పాకాలలోని ప్రకాష్ రెడ్డి నివాసానికి చేరుకుని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి ఉన్నారు.

జనార్దన్ రెడ్డికి మాతృవియోగం



అంజమ్మ

పాకాల : మండలంలోని సామిరెడ్డి పల్లిలో నివాసం ఉంటున్న మాజీ ఏఎంసీ చైర్మన్ జట్టిగుండ్ల జనార్దన్ రెడ్డి తల్లి జట్టిగుండ్ల అంజమ్మ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. మండలంలోని పలువురు నాయకులు అంజమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామిరెడ్డిపల్లెలో బుధవారం మధ్యాహ్నం దహన సంస్కారాలు జరుగుతాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు

బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కమిటీ ఎంపిక



మాట్లాడుతున్న బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గుండాల్ నాయక్

తిరుపతి కల్చరల్: బీజేపీ గిరిజన మోర్చా తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ఇన్‌చార్జ్ పి.చంద్రశేఖర్, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గుండాల్ నాయక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా డి.రాజు నాయక్, సరస్వతి, కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, కె.వినోద్‌కుమార్, కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కె.నిరంజన్, కె.భాను, జి.చంద్ర, బి.నారాయణస్వామి నాయక్, కోశాధికారిగా ఎం.చిరంజీవులుతో పాటు 13 మంది కమిటీ సభ్యులను నియమించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా జిల్లా కమిటీ కృషి చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమావేశంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా నూతన కమిటీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

శ్రీకాళహస్తి: మండలంలోని పోలి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలకు ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన వై.గోపాల్, పెద్దగురవయ్య, పి.వెంకటసుబ్బ య్య, పోలి చిన్నయ్య, టి.సుబ్రహ్మణ్యం అనే వారు ఇటీవల మృతిచెందారు. మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ.10వేలు వంతున ఎమ్మెల్యే తన కుమారుడు ఆకర్ష్‌రెడ్డిని పంపి ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామన్నారు. స్థానిక నేతలు వెంకటేశ్వర నాయుడు, పుల్లూరు అశోక్‌రెడ్డి, పోలి గుణ, పోలి వెంకటేశ్వర్లు, పోలి జనార్దన, పోలి మోహన, రేపల్లె మల్లికార్జున, శేఖర్ పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు సీఎం జగనన్న

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ
- ఘనంగా స్వాగతించిన పల్లె ప్రజలు



ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న యువ నాయకులు

పాకాల: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల దమ్మున్న నాయకుడు జగనన్న మాత్రమేనని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గాదంకి, వడ్డేపల్లి, లింగనపల్లి, ఇరంగారిపల్లి పంచాయతీల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మోహిత్‌రెడ్డికి పార్టీ నాయకులు, ప్రజలు మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో, భారీగా బాణసంచా పేల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టారు.

ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి లబ్ధి..

జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని మోహిత్‌రెడ్డి అన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించిన లబ్ధిని నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. మండలంలోని గాదంకి సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా రూ.13,78,76,258, పరోక్షంగా రూ.4,95,26,989 మొత్తం కలిపి రూ.18,74,03,247 లబ్ధి చేకూరినట్లు చెప్పారు. అలాగే వడ్డేపల్లి సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా రూ.11,05,53,214, పరోక్షంగా 2,36,19,209 మొత్తం కలిపి రూ.13,41,72,423 లబ్ధి చేకూరిందన్నారు. కావలివారిపల్లి సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా రూ.8,16,91,962, పరోక్షంగా రూ.80,16,748, మొత్తం కలిపి రూ.9,67,44,455 లబ్ధి చేకూరిందని, ఇరంగారిపల్లి సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా రూ.15,51,17,436, పరోక్షంగా 8,13,09,488, మొత్తం కలిపి రూ.23,64,26,924 లబ్ధి చేకూరిందన్నారు.

ప్రజాసేవకే నా జీవితం అంకితం..

మండలంలోని గాదంకి, వడ్డేపల్లి, లింగనపల్లి, ఇరంగారిపల్లి పంచాయతీల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించిన మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకే తన జీవితం అంకితమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో నియోజవర్గంలోని ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్‌నాయుడు, పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునీశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, బీసీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఖాజామస్తాన్, బాబురెడ్డి, రాజారెడ్డి, పవన్‌కుమార్, సర్పంచులు సీతమ్మ, కళావతి, వసంత, ఎంపీటీసీ శ్యామలా, డివిజన్ అధ్యక్షులు కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, కస్తూరి, రుకేష్‌రెడ్డి, కృష్ణయ్య, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ మాలతి, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు



సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న నవ సోషలిజం పార్టీ నేతలు

తిరుపతి కల్చరల్: స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వినాయకసాగర్ వద్ద మంగళవారం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశం కోసం తన ప్రాణత్యాగం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్‌ను పోరాట పటిమను కొనియాడుతూ నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, జగన్నాథం, బెల్లంకొండ సురేష్, బాలాజీ నాయుడు, యోగ వెంకటేష్, కమలమ్మ, రామారావు, రఘు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని నవ సోషలిజం పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రతి గడపలో సంక్షేమ సంబరం



చంద్రగిరి: చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: ప్రతి గడపలో సంక్షేమ సంబరం కనిపిస్తోందని, వచ్చే ఎన్నికల్లో సంక్షేమ సారథి సీఎం జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కోరారు. చంద్రగిరి పంచాయతీ పరిధిలోని రెడ్డివీధి, ముకుంద వీధి, మూలస్థాన ఎల్లమ్మ గుడి వీధిలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ ముదికుప్పం రూపరామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, రెడ్డివీధిలో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

అడుగడుగునా అపూర్వ స్వాగతం..

రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుని ప్రజలు, సర్పంచ్ ముదికుప్పం రూపరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాకాల చరణ్ రెడ్డి, చేతన్ రెడ్డిలు బాణసంచా పేల్చి, పూలవర్షంతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు రాజులగారి సుజాత, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాధవరెడ్డి, అజీజ్ సుజ్రత్, ఏఎంసీ చైర్మన్ చేగు గోవర్ధన్ గుప్తా, శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మస్తాన్, పాకాల సతీష్ రెడ్డి, ఆర్ఎస్ మస్తాన్, మట్టా మధుసూదన్ రెడ్డి, మత్యాల రెడ్డి, ఒంటి బలరామిరెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కొత్తపాటి హరి, కోటి, బాహార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత



పెళ్లికానుక అందజేస్తున్న నాయకులు




వధువు కుటుంబ సభ్యులకు పెళ్లికానుక అందజేస్తున్న నాయకులు

పాకాల : నూతనంగా పెళ్లి చేసుకోబోతున్న వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లికానుకను అందజేశారు. మంగళవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా పాకాల మండలం ఇరంగారిపల్లి పంచాయతీ, పాలినేనివారిపల్లిలో పెళ్లి చేసుకోబోతున్న వధూవరులు షేక్ ముసద్దిక్, తరన్‌కు బంగారు నల్లపూసల దండ, వెండి మెట్టెలు, దుస్తులు, స్వీట్ బాక్స్, గ్రీటింగ్ కార్డును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత, నేండ్రగుంట డివిజన్ అధ్యక్షుడు గుండ్లూరి సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్.పి.శివకుమార్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం: మండలంలోని నడవలూరు గ్రామంలో త్వరలో వివాహం చేసుకోనున్న వధువు గాయత్రి కుటుంబ సభ్యులకు నెన్నూ రు డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, గణపతిరెడ్డి, సచివాలయం కన్వీనర్ గంగరామిరెడ్డి మంగళవారం పెళ్లికానుక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ సొంత నిధులతో చంద్రగిరి నియోజకవర్గంలో వివాహం చేసుకోబోతున్న వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పసుపు కుంకుమ, పెళ్లి కుమా ర్తెకు గాజులు, గ్రీటింగ్ కార్డు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తున్నట్లు తెలిపారు.

పుట్‌బాల్ విజేతలకు అభినందన



అభినందిస్తున్న జిల్లా క్రీడాధికారి

తిరుపతి కల్చరల్: మూడు జిల్లాల స్థాయిలో నిర్వహించిన కోరమండల్ పుట్‌బాల్ క్లబ్‌ల చాంపియన్ షిప్‌ను తిరుపతి జిల్లా సీనియర్ జట్టు దక్కించుకుంది. మంగళవారం సాయంత్రం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో విజేత జట్టుకు అభినందన సభ నిర్వహించారు. జిల్లా క్రీడా అధికారి సయ్యద్ సాహెబ్, తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. పుట్‌బాల్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి ఏ.రెడ్డెప్ప, కోచ్ వినోద్, బీవీ.రమణ,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉచిత అవగాహన సదస్సు రేపు

తిరుపతి కల్చరల్: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఉదయం 10 గంటలకు యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో గ్రూప్–2తో పాటు డీవైఈఓ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ, యూటీఎఫ్ నేతలు ఎస్.జయచంద్ర, ముత్యాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పోటీ పరీక్ష నిపుణులు ముఖ్య అతిథిగా గుంటూరు, కృష్ణా జిల్లాల శాసన మండలి సభ్యుడు కేఎస్ లక్ష్మణరావుతో పాటు ఆయా సబ్జెక్ట్ నిపుణులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలపై అవగాహన సదస్సుతో పాటు ప్రతి ఒక్కరికీ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు నిరుద్యోగ యువత పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సంబంధిత అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9491311169, 6281392799లను సంప్రదించాలని వారు కోరారు.

రాళ్లపల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి



అనంతకృష్ణ శర్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీటీడీ అధికారులు

తిరుపతి(కల్చరల్)/తిరుపతి సిటీ: సంగీత, సాహిత్య రంగాల్లో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త తెలిపారు. మంగళవారం సాయంత్రం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 131వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య దీప్త అధ్యక్షోపన్యాసం చేస్తూ రాళ్లపల్లి వారికి సంగీతం, సాహిత్యం రెండు కళ్లు లాంటివని చెప్పారు. అన్నమయ్య రాగిరేకుల్లోని సాహిత్యాన్ని చక్కగా అర్థం చేసుకుని వెలుగులోకి తీసుకు వచ్చారని వివరించారు. ప్రముఖ వక్త రాళ్లపల్లి ప్రద్యుమ్న మాట్లాడుతూ అనంతకృష్ణశర్మకు ఎక్కువ భాషలు తెలిసి ఉండడం, రాయలసీమ వ్యక్తి కావడం, వైష్ణవ తత్వంపై అవగాహన ఉండడంతో అన్నమయ్య రాగిరేకుల్లోని కీర్తనలను ఎంతో ప్రామాణికంగా వెలుగులోకి తీసుకొచ్చారని తెలియజేశారు. ఆయన స్వరపరిచిన 120 అన్నమయ్య కీర్తనలను 1952లో మొదటి సంపుటం ,1956లో రెండవ సంపుటం ముద్రించినట్లు తెలిపారు. అన్నమయ్య కీర్తనలోని కృతులు, రాగాలు, మాండలికాలు, క్లిష్టమైన పదాలకు అర్థాలతో స్వర పరిచారని వివరించారు. ఉదయం శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ మార్గంలోని రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు,ప్రముఖులు పాల్గొన్నారు.

పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కల్చరల్: అఖిల భారత బ్రాహ్మణ కల్యాణోపాధ్యాయ వివాహ సమాచార కేంద్రాల సంఘం, తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవాసంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన ఇస్కాన్ మందిరం ఎదురుగా ఉన్న శ్రీకంచి పాదుక మండపంలో జాతీయ స్థాయిలో బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సేవా సంఘం చైర్మన్ సీఆర్‌కే.శేషగిరిరావు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 24 ఏళ్లుగా వివాహ వేదికతో పాటు ఉచిత షష్టిపూర్తి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేదికకు వైదిక, నియోగి, మధ్వ, వైష్ణవ, వైఖానస, అయ్యర్ శాఖలకు చెందిన వారంతా హాజరై తమ పిల్లల వివాహాలను కుదుర్చుకోవాలని కోరారు. బ్రాహ్మణ కుటుంబ సభ్యుల కోరిక మేరకు 28న ఉదయం పరిచయ వేదిక వద్ద స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో కార్యనిర్వాహక సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఇంత అభివృద్ధి ఎన్నడూ చూడలేదు



తిరుపతి నగర అభివృద్ధిపై అభినయ్‌రెడ్డిని అభినందిస్తున్న సీనియర్ సిటిజన్స్

- తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నావ్ నాయనా..!
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డికి సీనియర్ సిటిజన్స్ కితాబు
- దేశంలోనే తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా
- భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : 'మా ఇన్నేళ్ల వయసులో తిరుపతి నగరం ఇంతగా అభివృద్ధి చెందడం చూడలేదు.. అతి చిన్న వయసులోనే ఇంత అద్భుత ఆలోచన, ధైర్యంతో తిరుపతి నగరాన్ని ఎంతో సుందర నగరంగా తీర్చిదిద్దావ్.. నాయనా' అని తిరుపతి నగరంలోని సీనియర్ సిటిజన్స్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని ద్వారకానగర్‌లోని సీనియర్ సిటిజన్స్‌తో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అభివృద్ధిపై చర్చించారు. మీకు తెలిసి తిరుపతిలో ఇంతగా అభివృద్ధి ఎప్పుడైనా జరిగిందా? అని సీనియర్ సిటిజన్స్‌ను అభినయ్‌రెడ్డి ప్రశ్నించారు. 'లేదు నాయనా అతి చిన్నవయసులో నీకే అది సాధ్యమైందని, తండ్రికి తగ్గ తనయుడిగా పేరు సంపాదించుకున్నావ్' అని వారు కొనియాడారు. తిరుపతి నగర అభివృద్ధే లక్ష్యంగా కృషి చేశానని, తిరుపతిని అభివృద్ధి చేశానని మీరు నమ్మితే రానున్న ఎన్నికల్లో ఆదరించాలని అభినయ్‌రెడ్డి కోరారు. ఓట్ల కోసం కాకుండా నగర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా పని చేశానని తెలిపారు.

వేల కుటుంబాలకు మంచి చేశాం..

తిరుపతి అభివృద్ధిలో భాగంగా 18మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించడం, 22ఏని రద్దు చేయించి వేల కుటుంబాలకు మంచి చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఆయన గోవిందరాజస్వామి ఆలయం వద్ద ఉన్న ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులను కలిసి ఆప్యాయంగా ముచ్చటించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిపించుకుంటామని ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు హామీ ఇచ్చారు.



ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి

ఆరోగ్యాంధ్రప్రదేశే జగనన్న లక్ష్యం



వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఫాజిలా

చంద్రగిరి: ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చూడాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగనన్న ప్రధాన లక్ష్యమని ఐతేపల్లి సర్పంచ్ ఫాజిలా అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఐతేపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించారు. సుమారు 10 మంది వైద్యుల బృందం, ఆశావర్కర్లు, మందుల పంపిణీ, రక్త నమూన పరీక్షలు, కంటి పరీక్షలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 350కు పైగా ప్రజలు క్యాంపును సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమం అని ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ చంద్రబాబు, అంజద్‌ఖాన్, వైద్యాధికారి శివాజీ, బాబు, ఎంపీహెచ్ఓ ఈశ్వరయ్య వైద్యబృందం పాల్గొన్నారు.

అడుగడుగునా అదే ఆత్మీయత..



సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- గాంధీపురంలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం

తిరుపతి రూరల్: హారతులు పడుతూ...ఆత్మీయతను చాటుతూ.. పూలవర్షం కురిపిస్తూ గాంధీపురం పంచాయతీ వాసులు ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబంపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి మంగళవారం గాంధీపురం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో పాదయాత్రగా జనం మధ్యకు వెళ్లగా, గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. తమ కుటుంబాన్ని నిరంతరం ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ జగనన్న మేలు చేశారని తెలిపారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మున్నూరు లక్ష్మి, శివ, లక్ష్మిశైల్వం, మధు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిపాయి భరోసా అందజేత



రేణిగుంట: సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి

రేణిగుంట: మండలంలోని జీపాళెం పంచాయతీ నల్లపాళెంలో మంగళవారం గురుస్వామినాయుడు, గురవమ్మ కుటుంబాలకు సిపాయి భరోసా సాయం అందింది. ఇటీవల గురుస్వామినాయుడు, గురవమ్మ మృతి చెందడంతో వారి కుటుంబీకులకు 40 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌కు సిపాక్షి భరోసా కింద ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అందజేశారు. సర్పంచ్ బత్తెమ్మ, డాక్టర్ బాబు, బత్తిరెడ్డి, గురవారెడ్డి, రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు : మండలంలోని ఆమందూరు బీసీ కాలనీకి చెందిన వల్లెమ్మ(46) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం ఆ కాలనీకి కాలనీకి వెళ్లి తన ఆధ్వర్యంలో నడుస్తున్న సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడే 41 రకాల నిత్యావసర సరకులను ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అందజేశారు.